PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం 11-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 217 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# ఈసారి బెంగాల్ అంతటా 'నందిగ్రామ్' ఫలితమే: మోదీ

- అభివృద్ధికి ఆటంకం: దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నా, టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ పురోగతిని అడ్డుకుంటోందని ఆరోపించారు.
- చొరబాటుదారులు: సామాన్యుల ఉద్యోగాలను తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు.
- అవినీతి: యువతకు వ్యతిరేకంగా టీఎంసీ చేసిన పాపాలు వందేళ్లయినా చెరిగిపోవని వ్యాఖ్యానించారు.



పశ్చిమబెంగాల్‌లోని హల్దియాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ(వీశీఎఱ) పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 5ఏళ్ల క్రితం నందిగ్రామ్‌లో మమతా బెనర్జీ ఓటమిని గుర్తు చేస్తూ.. ఈసారి బెంగాల్ అంతటా అదే ఫలితం వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.
"బెంగాల్ మార్పును కోరుకుంటోంది. ఈ క్రమంలో భాజపా(దీజీూ) భారీ విజయాన్ని మనం తప్పకుండా చూస్తాం. నందిగ్రామ్‌లో 5ఏళ్ల క్రితం ఏం జరిగిందో ఇప్పుడు.. భవానీపుర్‌తో పాటు మొత్తం బెంగాల్‌లోనూ అదే ఫలితం వస్తుంది. పేజీ 2లో ▶

## ఇల్లు, కారు లేవు..

### మమతా బెనర్జీ వద్ద ఉన్న బంగారం ఎంతంటే?



2లో..

## పట్టాదారు పాస్ పుస్తకాలను ఇక ఎవరూ తారుమారు చేయలేరు: సీఎం చంద్రబాబు



2లో..

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



2లో..

## కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలి: సీఎం రేవంత్

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీలకు మరమ్మతులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆయన సూచించారు. కాళేశ్వరం మరమ్మతులపై నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు సమావేశానికి హాజరయ్యారు.
"బ్యారేజీల మరమ్మతులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. వీలైనంత త్వరగా పనులు వేగవంతం చేయాలి. ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలి. ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలి. వర్షాకాలానికి ముందే పరీక్షలు, నమూనాల సేకరణ పూర్తి చేయాలి. సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, నీటిపారుదలశాఖ, డిజైన్ కన్సల్టేషన్స్‌తో బృందం ఏర్పాటు చేయాలి. ప్రతి పనిలో సీడబ్ల్యూసీ సభ్యులు ఉండేలా చూడాలి.

2లో▸



# ఆ మాట అసెంబ్లీలో మీరెందుకు చెప్పలేదు?:

## మంత్రి పొంగులేటిని ప్రశ్నించిన హరీశ్‌రావు

హైదరాబాద్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్‌తోపాటు తనపై మంత్రి పొంగులేటి చేసిన ఆరోపణలపై హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. "మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలి. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటి. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమిని స్వాధీనం చేసుకోలేదు.



# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం



- రాజకీయాల్లో నిఖార్సయిన నేత
- జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్
- జగిత్యాలలో జీవన్‌తో భేటీ

ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పుడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. 2లో

## ఏప్రిల్ 23న సమ్మెకు వెళ్లే అవకాశం: తెలంగాణ ఆర్టీసీ జేఏసీ



2లో..

## తండ్రి ఆచూకీ తెలియకముందే.. సీఎం పదవి కోసం సంతకాల సేకరణ: జగన్‌పై అచ్చెన్నాయుడు ఫైర్



2లో..

# సంపాదకీయం

## నారీశక్తి కోసం నిలబడాల్సిన తరుణం!




మరికొన్ని రోజుల్లో దేశంలోని అనేక ప్రాంతాల్లో పండుగల సందడి మొదలవబోతున్నది. అస్సాం ప్రజలు రొంగాలి బిహు జరుపుకొంటే, ఒడిశా ప్రజలు మహా బిషుబ పాన సంక్రాంతి జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్లో పొయిలా బైశాఖ్ బెంగాలీల నూతన సంవత్సరానికి నాంది పలికితే, కేరళలో విషు పండుగను సంబరంగా చేసుకుంటారు. తమిళనాడులో పుత్తాండు పర్వదినాన్ని, పంజాబ్‌తోపాటు ఉత్తర భారతంలోని ఇతర ప్రాంతాల్లో బైశాఖీ వేడుకను చేసుకుంటారు. ఇవన్నీ ఆశాభావాన్ని, సానుకూల దృక్పథాన్ని పెంపొందించే పండుగలు. దేశవిదేశాల్లో ఈ పండుగలు జరుపుకొనే వారందరికీ నా శు భాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ పవిత్ర వేడుకలు అందరి జీవితాల్లో ఆనందాన్నీ, సౌభాగ్యాన్నీ తీసుకురావాలని కోరుకుంటున్నాను. వీటితోపాటు, ఏప్రిల్ 11 నుంచి మహాత్మా పూలే 200 జయంతి ఉత్సవాలు కూడా మొదలవుతున్నాయి. ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా యావత్ భారతదేశం ఆయనకు నివాళి అర్పించబోతున్నది. మన మనసులనూ, ఆలోచనలనూ నూతన స్ఫూర్తితో నింపివేసే ఈ ప్రత్యేక సందర్భాలతోపాటు, మన దేశం మరో చరిత్రాత్మక స?ందర్భానికి సిద్ధమవుతున్నది. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్టం చేయడానికి, సమానత్వం పట్ల మన నిబద్ధతను నొక్కి చెప్పడానికి లభించిన గొప్ప అవకాశమిది.

మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదించేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశమవుతున్నది. దీనిని ఓ శాసన సంబంధమైన కార్యక్రమంగా భావిస్తే ఈ బిల్లు ప్రాధాన్యాన్ని తగ్గించినట్టే! దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబం. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం.

మన దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నారు. వారు ఈ దేశానికి అందిస్తున్న సేవలు అపారం, అమూల్యం. ప్రతి రంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు దేశమంతా గర్వపడుతున్నది. శాస్త్ర, సాంకేతిక రంగాలు మొదలుకొని ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి కళల వరకు దేశాభివృద్ధిలో మహిళలు ఎంతో కీలకంగా ఉన్నారు. గత కొన్నేళ్లుగా స్థిరంగా కొనసాగుతున్న అనేక ప్రయత్నాల వల్ల మహిళా సాధికారతకు సానుకూలమైన వాతావరణం ఏర్పడింది. చదువుకునేందుకు అవకాశాలు విస్తృతం కావటం, ఆరోగ్యసేవలు మెరుగుపడటం, సంపద సృష్టిలో సమాన భాగస్వామ్యం, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావటం... ఈ మార్పుల వల్ల ఆర్థిక, సామాజిక జీవితాల్లో మహిళల వంతు పెరిగింది. కానీ, సమాజంలో పెరుగుతున్న ఈ మహిళా భాగస్వామ్యానికి అనుగుణంగా రాజకీయ రంగంలోనూ, శాసనసభల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగలేదు. ఇది ఎంతో దురదృష్టకరం, ఎందుకంటే-- పాలనలోనూ, నిర్ణయాధికారంలోనూ మహిళలు పాలుపంచుకొన్నప్పుడు వారిదైన ఆలోచనలతోనూ, అనుభవాలతోనూ సామాజిక చర్చలు మరింత నిశితమవుతాయి, పాలనా సామర్థ్యం మరింత బాగుపడుతుంది. 2029లో లోక్‌సభకు, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికల్లా మహిళా రిజర్వేషన్లు అమలులోకి రావటం అనివార్యం. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని దక్కేలా చేసేందుకు గత ప్రభుత్వాలు దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉంది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధినియమ్‌ను పార్లమెంటు ఆమోదించింది. నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైన సందర్భాల్లో ఒకటిగా నేను దీన్ని భావిస్తాను.

మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. సమానత్వం అత్యున్నత విలువగా ఉన్న సమాజాన్ని నిర్మించాలని మన రాజ్యాంగ నిర్మాతలు, ముఖ్యంగా రాజ్యాంగ పరిషత్తులోని మహిళా సభ్యులు, ఆకాంక్షించారు. శాసన వ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడమన్నది ఈ ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఒక కీలకమైన ముందడుగు. దేశ భవిష్యత్తును మలచడంలో ప్రతి పౌరుడికీ సమానమైన అవకాశముండే సమాజాన్ని ఏర్పాటు చేసే దిశగా మా చిత్తశుద్ధికి ఇది తార్కాణం.

ఇది ఇక ఎంతమాత్రమూ వాయిదా వేసేందుకు వీల్లేని విషయం. మహిళల సమాన ప్రాతినిధ్యాన్ని బలపరచటంలో జరిగే ఏ ఆలస్యమైనా, అది మన ప్రజాస్వామ్యాన్ని సమానత్వ స్ఫూర్తి దిశగా తీసుకువెళ్ళటంలో జరిగే ఆలస్యం కిందే లెక్క! శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల క్రితమే గుర్తించారు, దానిపై చర్చలు జరిపారు, అది తప్పనిసరి కర్తవ్యంగా నిర్ధారించారు. ఇప్పుడు ఇంకా ఈ విషయంపై ఒక చర్య తీసుకోవటంలో ఆలస్యం జరిగితే, మనం ఇప్పటికే గుర్తించిన, సరిదిద్దగలిగిన వివక్షను మరింతకాలం కొనసాగించినట్టే అవుతుంది. మన దేశం ఒక నిర్దిష్ట లక్ష్యంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు అడుగు వేస్తున్న ఈ తరుణంలో, దేశంలోని అన్ని వ్యవస్థలూ ఇక్కడి సమస్త పౌరుల, ముఖ్యంగా జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల, ఆకాంక్షలను ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు తక్షణం ఈ చర్య చేపట్టడం వల్ల ఎంతోకాలంగా పూచీపడి ఉన్న వాగ్దానాలు నెరవేరడమే కాదు, అభివృద్ధి వైపు సాగుతున్న వేగం కూడా నెమ్మదించకుండా అలాగే కొనసాగుతుంది. మన ప్రజాస్వామ్యాన్ని మరింత సమాన ప్రాతినిధ్యం కల్పించేదిగా, స్పందించేదిగా, భవిష్యత్తుకు అనుగుణమైనదిగా తీర్చిదిద్దేందుకు ఇది ఒక చరిత్రాత్మకమైన అవకాశం.

ఇప్పుడు సమిష్టి కార్యాచరణకు సమయం ఆసన్నమైంది. ఇది ఏ ఒక్క ప్రభుత్వానికో, పార్టీకో లేదా వ్యక్తికో సంబంధించిన విషయం కాదు. దేశం మొత్తం ఈ అంశంలో ముందడుగు ఎంత ముఖ్యమో గుర్తించాలి, దీన్ని సాకారం చేయటానికి ఏకం కావాలి. మన దేశ నారీశక్తికి ఇదే మనం చేయగలిగింది. అందుకే మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం కావాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి కావాలి. ఇది మనం మన కోసం కాక, మన భావి తరాల కోసం పని చేసే సదవకాశం లభించిన సందర్భం. మార్పులను స్వీకరిస్తూ, మరింత సమ్మిళితత్వాన్ని సాధించడంలోనే అసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి దాగి ఉందన్న సంగతిని గుర్తు చేసే సందర్భం.

చరిత్రాత్మకమైన ఈ పార్లమెంటు సమావేశం సమీపిస్తున్న నేపథ్యంలో-- భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాలని పార్టీలకు అతీతంగా పార్లమెంటు సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని బాధ్యతగా వ్యవహరించేందుకు ముందుకు వద్దాం. అత్యున్నత ప్రజాస్వామ్య విలువల కోసం కలిసి నడుద్దాం.

జాతీయ ప్రయోజనాల విషయంలో విభేధాలను పక్కన పెట్టి, కలిసికట్టుగా

## పట్టాదారు పాస్ పుస్తకాలను ఇక ఎవరూ తారుమారు చేయలేరు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

బాపట్ల: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే.. పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు తెలిపారు. భూమి అనేది ఆస్తి మాత్రమే కాదని.. జీవనాధారం, భద్రత, గౌరవమని పేర్కొన్నారు. "మీ సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడికి వచ్చాను. పట్టాదారు పాస్‌పుస్తకం ఇచ్చినప్పుడు మీలో కలిగిన సంతోషం చూసి నా జన్మ ధన్యమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అయింది. వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకండా పోయింది. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తాం. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి.. వాటిని ఇప్పుడు దారిలో పెడుతున్నాం.

గత ప్రభుత్వంలో మీ భూమిపై కన్నేశారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారు. పట్టా పుస్తకంపైన జగన్ ఫొటో వేసుకున్నారు. ఆస్తి మీది.. ఫొటో ఆయనది. గత పాలకులు చేసిన అక్రమాలు, పాపాలు వెంటాడుతూనే ఉన్నాయి. గత పాలకులు చేసిన పనులు చూసి నాకే మతిపోయింది. నూటికి 90 శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవి. మీకు భూ హక్కు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని అప్పుడే సంకల్పించాను. 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాను. 16,816 గ్రామాలు రీ సర్వే చేయాలి. 21.23 లక్షల కొత్త పాస్ పుస్తకాలు మీకు ఇచ్చాం. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తాం. ఇంకా 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలి.

మీకు ఇచ్చే పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరు. కరెన్సీకి వాడే సాంకేతికతే పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడాం. మీ ముందు సర్వే చేయించి రికార్డు చేస్తాం. ఈకేవైసీ చేశాకే.. పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తాం. భూ యజమాని సమక్షంలో మొత్తం ప్రక్రియ నిర్వహిస్తున్నాం. రూపాయి కూడా అవినీతి లేకుండా పాస్ పుస్తకాలు ఇవ్వాలనేది నా ఆలోచన. రికార్డులు ట్యాంపర్ కాకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తెచ్చాం. పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ఇచ్చాం. మీ భూమి వేరే ఎవరూ రిజిస్ట్రేషన్ చేసుకోకుండా రికార్డులకు డిజిటల్ లాక్ చేసుకునే అవకాశం కల్పించాం. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపిస్తున్నాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఈసారి బెంగాల్ అంతటా 'నందిగ్రామ్' ఫలితమే: మోదీ

మొదటిపేజీ తరువాయి

ఇవి సాధారణ ఎన్నికలు కావు. అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఎంతగానో తోడ్పడతాయి. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోంది. ప్రైవేటు సెక్టార్లలో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోంది. భాజపా అధికారంలోకి రాగానే రాజ్యాంగం ప్రకారం టీఎంసీ చేసిన మోసాలను బయటకు తీస్తాం. బెంగాల్ యువతకు వ్యతిరేకంగా తృణమూల్ చేసిన పాపాలు వందేళ్లు గడిచినా తొలగిపోవు" అని మోదీ వెల్లడించారు.

కర్ణాటకలో ట్రెక్కింగ్.. మరో కేరళ అమ్మాయి మిస్సింగ్

డబుల్- ఇంజిన్ సర్కార్

"ఒక్కసారి డబుల్- ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ఇక్కడ అమల్లోకి వస్తాయి. అవి ప్రతిఒక్కరికీ ఉపయోగపడేవే. బెంగాల్ ప్రజలకు ఆరు హామీలు ఇస్తున్నాను.

భాజపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల భయాలను పూర్తిగా తొలగించి నమ్మకాన్ని కలిగించడంతో పాటు చట్టబద్ధమైన పాలనను కొనసాగిస్తాం.

భాజపా ప్రభుత్వంలో పని చేసే యంత్రాంగం ప్రజలకు కచ్చితంగా జవాబుదారీగా వ్యవహరిస్తుంది.

అన్యాయం జరిగిన ఆడబిడ్డల కేసులను రీఓపెన్ చేస్తాం. అవినీతికి సాయం చేస్తున్న చట్టాలను రూపుమాపుతాం.

తృణమూల్ ప్రభుత్వంలో కుంభకోణాలు, అవినీతి చేసిన వారందరినీ జైలుకు పంపిస్తాం. అది మంత్రులైనా, వారి వాచ్‌మెన్‌లైనా సరే..

శరణార్థులకు రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక హక్కులను కలిగిస్తాం. కానీ చొరబాటుదారులను మాత్రం దేశం నుంచి తరిమికొడతాం.

ఒక్కసారి భాజపా అధికారంలోకి రాగానే 7వ వేతన కమిషన్‌ను అమల్లోకి తీసుకొస్తాం" అని హామీ ఇచ్చారు.

## ఇల్లు, కారు లేవు..

### మమతా బెనర్జీ వద్ద ఉన్న బంగారం ఎంతంటే?

మొదటిపేజీ తరువాయి



దాదాపు పదిహేనేళ్ల పాటు పశ్చిమ బెంగాల్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు మమతా బెనర్జీ (మీుఎఘు దీుఅవతీయవవ). అయినప్పటికీ ఎంతో నిరాడంబర జీవితం గడుపుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికీ తనకు సొంత ఇల్లు, భూమి కూడా లేదని ఆమె వెల్లడించారు. త్వరలో జరగబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో (ఔవర్ దీవఅస్త్రుశ్రీ ాూంంవఎశ్రీఎ జుశ్రీవష్‌ఱశీఅం) భవానీపూర్ నుంచి పోటీ చేస్తోన్న దీదీ.. బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్ దాఖలు చేయడంతో ఆమె ఆస్తుల వివరాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి.

**దీదీ ఆస్తుల వివరాలిలా..**

నామినేషన్ పత్రాల్లో మమతా బెనర్జీ దీదీ తెలిపిన వివరల ప్రకారం.. కాళీఘాట్‌లోని 30బీ హరీశ్ ఛటర్జీ వీధిని తన అడ్రస్‌గా పేర్కొన్నారు. అయితే, ఆ ఇల్లు ఆమె పేరు మీద రిజిస్టర్ అయి లేదు. ఆమె పేరున వ్యవసాయ భూమి, స్థలం గానీ, నివాస సంబంధిత ఆస్తులు గానీ లేవు. కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదట.

చేతిలో రూ.75,700 నగదు ఉన్నట్లు దీదీ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఆమె పేరుపై రెండు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి.

వీటిలో ఒకటి పర్సనల్ అకౌంట్ కాగా.. అందులో రూ.12,36,209 ఉన్నట్లు మమత తెలిపారు. రెండోది ఎన్నికల సంబంధిత ఖర్చుల కోసం తీసుకున్న బ్యాంకు ఖాతా. అందులో రూ.40వేలు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు.

బ్యాంకు డిపాజిట్లు, నగదు, బంగారు ఆభరణాలు అన్నీ కలిపి ఆమె చరాస్తుల విలువ రూ.15.37లక్షలుగా ఉంది. గత ఐదేళ్లలో దీదీ ఆస్తులు తగ్గడం గమనార్హం. 2021లో ఆమె చరాస్తుల విలువ రూ.16.72లక్షలుగా ఉంది.

మమతా బెనర్జీ వద్ద కేవలం 9.75 గ్రాముల బంగారం ఉంది. 2021లో దాని విలువ రూ.88,837 కాగా.. ప్రస్తుతం పసిడి విలువ భారీగా పెరగడంతో రూ.1.75లక్షలకు పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తనకు రూ.40,600 టీడీఎస్ రిఫండ్ వచ్చినట్లు మమత తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రాయల్టీలు, బ్యాంకు వడ్డీలే తన ప్రాథమిక ఆదాయ వనరుగా వెల్లడించారు.

మమతా బెనర్జీ 1970లో దేశబంధు శిశు శిక్షాలయ నుంచి మాధ్యమిక విద్యను పూర్తి చేశారు. 1974లో గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్నారు. కలకత్తా యూనివర్సిటీ నుంచి పీజీ పూర్తి చేశారు. దీదీపై ఇప్పటివరకు ఎలాంటి కేసులు లేవు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

మొదటిపేజీ తరువాయి

ఖమ్మం,: కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.

అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

## ఏప్రిల్ 23న సమ్మెకు వెళ్లే అవకాశం: తెలంగాణ ఆర్టీసీ జేఏసీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఈ నెల 13 తర్వాత సమ్మెపై స్పష్టత ఇస్తామని తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నేతలు తెలిపారు. 13న లేబర్ కమిషనర్, ఆర్టీసీ యాజమాన్యంతో చర్చిస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చామని గుర్తుచేశారు. ఏప్రిల్ 23న సమ్మెకు వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి దేనికైనా సిద్ధమని చెప్పారు.

## తండ్రి ఆచూకీ తెలియకముందే.. సీఎం పదవి కోసం సంతకాల సేకరణ: జగన్‌పై అచ్చెన్నాయుడు ఫైర్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు.

"అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం" అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు.

## కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలి: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

బ్యారేజీల మరమ్మతులకు సంబంధించి డిజైన్‌లు, డిసెంబర్‌లోపు చేయాల్సిన పనులపై పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలి. నిధుల కొరత రానివ్వం.. పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. పనులు ప్రారంభమయ్యాక స్వయంగా వచ్చి పరిశీలిస్తా"అని సీఎం అన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం లో ఎమ్మెల్యే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ధర్నా

**– మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణం లో ఎమ్మెల్యే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ బ్రిడ్జ్ నిర్మాణం అనేది సిరిసిల్ల జిల్లాలో మారుమూలన మండలమైన గంభీరావుపేట మూడు జిల్లాలను ప్రధాన రహదారి అయినా గంభీరావుపేట లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో స్థానిక ఎమ్మెల్యే కేటి రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది. సంవత్సరాలుగా పనులు ఆలస్యం కావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది వర్షం వరదల ప్రభావంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి విద్యార్థులకు రైతులకు వ్యాపారులు వాహనదారు తీవ్రంగా నష్టపోతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. స్థానిక ఎమ్మెల్యే రామారావు ప్రజల సమస్యల పట్ల నియోజకవర్గ అభివృద్ధి పట్ల పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితమై 10 సంవత్సరాలు నియోజకవర్గ అభివృద్ధిలో తన బాధ్యత రాహిత్యం కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. వెంటనే పనులలో వేగం పెంచాలి నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేయాలి పనులలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజల ప్రక్షాళన ప్రశ్నిస్తూనే పెద్ద ఎత్తున రాస్తారోకాలు ధర్నాలు ఇస్తామని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాసిద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శిలు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు మోహన్ నర్సింలు రాజు సీనియర్ నాయకులు డాక్టర్



సత్యనారాయణ శ్రీనివాస్ దేవేందర్ గౌడ్ దేవేందర్ యాదవ్ రాకేష్ వీ శ్రీనివాస్ తిరుపతి దుర్గేష్ ఓ ఎల్లం రవీందర్ నాయక్ రాజు నరేష్ ఓ రాజు మల్లేష్ గౌడ్ శ్రీనివాస్ చారి రాజు నరేష్ ఎల్లం గణేష్ శ్రీనివాస్ దేవేందర్ సుర రమేష్ ఎల్లం నాయకులు పాల్గొన్నారు

# ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పక్కాగా అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలి:జిల్లా ఎస్పీ.

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 10 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించే కార్యక్రమాలపై జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

గ్రామ,పట్టణ స్థాయిలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని,ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా వాహనదారులతో ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రతిజ్ఞ చేయించాలన్నారు.విద్యార్థులకు హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం



వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించలన్నారు.ప్రజల్లో రోడ్డు నిబంధనలపై అవగాహన పెంచేందుకు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్ ద్వారా ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం అందించేలా పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు.ట్రాఫిక్ ఉల్లంఘనలపై కేవలం జరిమానాలు విధించడం కాకుండా, కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించడం ద్వారా కూడా మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు.ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి,రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వారి కార్యకలాపాలు నిరంతరం పర్యవేక్షిస్తూ, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సత్ప్రవర్తన దిశగా అడుగులు వేయించేలా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.అలాగే, నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి, అటువంటి వ్యక్తులపై ఉన్న షీట్స్ తొలగించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాస్, సి.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రథమ ద్వితీయ సంవత్సర చదువుచున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మేడం అధ్యక్షతన నిర్వహించారు విద్యార్థులు ఎంతో చక్కగా ఆటపాటలతో నృత్య ప్రదర్శనతో , రోజంతా ఆనందంగా గడిపారు. ఎర్ర రామేశ్వరం పంతులు మెమోరియల్ ట్రస్ట్ వారు కళాశాల చదువుతున్న ప్రతి గ్రూపు ప్రతి ఇయర్ కు ప్రథమ ద్వితీయ నగదు బహుమతులను గంభీరావుపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి మల్లు గారి పద్మ నరస గౌడ్ మరియు ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మొదటి ర్యాంకు సాధించిన వారికి 1500 రూపాయలు రెండవ ర్యాంకు సాధించిన వారికి 1000 రూపాయలు మొత్తం మీదుగా 30000 రూపాయలు ఇవ్వడం జరిగింది. కళాశాల విద్యార్థులకు ప్రోత్సాహకరంగా 30 వేల రూపాయలు నగదు బహుమతులను ఇవ్వడం పట్ల ప్రిన్సిపల్ గారు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాప్రాలన- ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యక్రమం లో భాగంగా కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారి సూచన మేరకు నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో ఉత్సాహవంతంగా పాల్గొన్నటువంటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగింది. ఇటి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్



ఎం ప్రభాకర్ ఐపీఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక ధర్మపురి డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ బి వాణి టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్ కె వి బిక్షమయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మనోహర్ సుచరణ్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ జగన్నాథం, మహేష్, రవీందర్ దీపికా భార్గవి రమ్య తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యాలే విజయానికి తొలి అడుగు కలెక్టర్ పి. ప్రావీణ్య .

**– 9-12 తరగతులే జీవితానికి కీలకంకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం పఠాన్ చెర్వు మండలం ముత్తంగిలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటర్ తర్వాత ఉండే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధమవ్వాలని సూచించారు. విద్యార్థి జీవితంలో 9వ



తరగతి నుంచి 12వ తరగతి వరకు అత్యంత కీలక దశగా పేర్కొన్నారు. ఈ సమయంలో కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా వంటి పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నదని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతిష్టాత్మక కళాశాలల్లో సీట్లు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. జీవితంలో ఎదురయ్యే అవాంతరాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని, కష్టపడే వారికి విజయమే ప్రతిఫలమని కలెక్టర్ పేర్కొన్నారు. చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ కూడా ఎంతో అవసరమని ఆమె వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసినచపాతీ మేకింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్శనలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కామధేను ఫౌండేషన్ ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లా కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన చిలువేరు అభి గౌడ్.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.





జనగాం జిల్లా కేంద్రంలో 56వ ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనగామ డీసీపీ రాజమహేంద్రచంద్ర నాయక్ జనగామ మున్సిపల్ కమిషనర్ డి. మహేశ్వర్ రెడ్డి , సీఐ పి. సత్యనారాయణ రెడ్డి చేతుల మీదిగా చలివేంద్రం ప్రారంభించిన జనగామ జిల్లా మొదటి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు, ప్రస్తుత జనగాం జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్. ఈ సందర్భంగా వచ్చిన ముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యార్థులకి ప్రజలకి యువకులకు సంబంధించిన సేవ కార్యక్రమంలో అభి గౌడ్ ఎప్పుడూ ముందంజలో ఉంటారు. యువకులు అందరూ సామాజిక బాధ్యత తోటి ఇలాంటి సేవ కార్యక్రమలు చేయాలని సూచించారు. యువతకి సమాజానికి స్ఫూర్తి దాయకంగా ఎంతో మంది దాహాన్ని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అభి గౌడ్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ట్రాఫిక్ సిబ్బంది, యువకులు, కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొనడం జరిగింది.

# 9ఏళ్లుగా న్యాయం కోసం ఎదురు చూసాం.. ఇక ఓపిక లేదు అంటూ కోర్టు ఆవరణలోనే విలపించిన రిషితేశ్వరి తల్లి



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ ప్రతినిధి

వరంగల్ జిల్లాకు చెందిన రిషితేశ్వరి 2015 జులై 14న ఏపీ నాగార్జున యూనివర్సిటీలోని హాస్టల్లో ఆత్మహత్య చేసుకుంది. ర్యాగింగ్, వేధింపుల వల్లే తమ కూతురు చనిపోయిందంటూ ఆమె తల్లిదండ్రులు అప్పటి నుంచి న్యాయం కోసం పోరాడుతున్నారు. తాజాగా కేసును కొట్టేయడంతో వారు కోర్టు ఆవరణలో బోరున విలపించారు..

# గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం..

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చుంచనకోట నుండి చేర్యాల వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలి ఆనవాళ్లు:వయసు: సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుంది. దుస్తులు: నల్లటి బుర్కా ధరించి ఉంది. బుర్కా లోపల ఎర్రటి రంగు నైటీ కలదు. ఆభరణాలు: మెడలో తాళిబొట్టుతో పాటు ఒక తాయత్తు (రక్ష రేకు) ధరించి ఉంది. పోలీసుల విన్నపం:పైన పేర్కొన్న ఆనవాళ్లు గల మహిళ గురించి ఎవరికైనా సమాచారం తెలిసినా, లేదా మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మహిళలు కనిపించకుండా పోయినట్లు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించవలసిందిగా కోరుతున్నారు. వివరాలు తెలిసిన వారు ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేయగలరు:చేర్యాల పోలీస్ స్టేషన్: 8712667356.

# రాంసాగర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామంలో , గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి , ఉపసర్పంచ్ మల్లారెడ్డి మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో డా. రాజేశ్వర్ వీణ, డెంటల్ డాక్టర్ భావన (లలిత భవాని హాస్పిటల్) సహకారంతో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది గ్రామ ప్రజలు పాల్గొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించించుకున్నారు. రోగులకు అవసరమైన బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్, ఈసీజీ వంటి ముఖ్యమైన వైద్య పరీక్షలు నిర్వహించి, సరైన మందులు మరియు వైద్య సూచనలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాంసాగర్ గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# భీముని మల్లారెడ్డిపేటలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ స్థల పరిశీలన



మేకార్తి దినపత్రిక ఏప్రిల్10 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్నసిరిసిల్లజిల్లాగంభీరావుపేట మండల పరిధిలోని భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో నూతనంగా మంజూరైన విద్యుత్ ఉపకేంద్రం (సబ్‌స్టేషన్) నిర్మాణానికి అధికారులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. సిరిసిల్ల డివిజనల్ ఇంజనీర్ (డి.ఈ) ఎన్. అంజయ్య నేతృత్వంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ఆనంద్, గంభీరావుపేట డైరెక్టర్ జి. నారాయణరావు, సర్పంచ్ మహేష్ మరియు ఉపసర్పంచ్ బాబు మాజీ ఎంపిటిసి రాజేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఈ అంజయ్య మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల భీముని మల్లారెడ్డిపేటతో పాటు శ్రీ గాద, రామానుజపూర్ గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని, నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ ద్వారా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వివరించారు.

## పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్యకు ఫోటో మెమోంటో అందజేత.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



వరంగల్ పార్లమెంట్ సభ్యులు మరియు జనగామ జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ (దిశా) కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య పుట్టిన రోజు సందర్భంగా వారి నివాసము లో వారి కి శాల్వా కప్పి ఫోటో మెమోంటో ఇచ్చి పుట్టినా రోజు శుభకాంక్షలు తెలియజేసినా జనగామ జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ (దిశ) కమిటీ సభ్యుడు బక్క శ్రీనివాస్ .

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని 'వైశాఖి' వేడుకలకు ఆహ్వానించిన అమీర్‌పేట్ గురుద్వారా కమిటీ

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 ప్రతినిధి



అమీర్‌పేట్ గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో వచ్చే వారం ఘనంగా నిర్వహించనున్న ఖల్సా సాజన దివస్ - వైశాఖి వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని గురుద్వారా ప్రతినిధులు ఈరోజు ఆహ్వానించారు. అమీర్‌పేట్ గురుద్వారా కమిటీ ప్రెసిడెంట్ ఎస్. దర్శన్ సింగ్ ఆధ్వర్యంలోని బృందం కేటీఆర్ ని, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ సందర్భంగా ఏప్రిల్ 14, మంగళవారం మధ్యాహ్నం 1:30 గంటలకు అమీర్‌పేట్‌లోని శ్రీ గురు గోవింద్ సింగ్‌జీ మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (మున్సిపల్ ప్లే గ్రౌండ్స్)లో జరగనున్న ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని వారు కోరారు. పంజాబ్ నుండి విచ్చేసిన ప్రముఖ మత ప్రచారకుల చేత గుర్బానీ కీర్తనలు మరియు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ఈ వేడుకలకు సుమారు 8,000 నుండి 8,500 మంది భక్తులు హాజరవుతారని కమిటీ ప్రతినిధులు వివరించారు. సిక్కు సమాజం అత్యంత పవిత్రంగా జరుపుకునే ఈ పండుగలో పాల్గొని గురు సాహెబ్ ఆశీస్సులు తీసుకోవాలని వారు కేటీఆర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా సాహెబ్ అమీర్‌పేట్ కమిటీ సభ్యులు మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## మీసాల రామన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఆదర్శ్ సురభి.

- మహనీయులను "ఆదర్శ్" ర్శంగా తీసుకుందాం.
- మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటాం : మీసాల రామన్న.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మహనీయుల జయంతి ఉత్సవాల సంస్కృతిక చైర్మన్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు, మీసాల రామన్న జన్మదిన సందర్భంగా, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వారి చాంబర్ లో ఘనంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గంధం నాగరాజు, ఉపాధ్యక్షులు చిరంజీవి ల ఆధ్వర్యంలో కలెక్టర్ చాంబర్ లో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో, తన జన్మదిన వేడుకలను కలెక్టర్ చాంబర్ లో నిర్వహించడం, సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులకు, రాజకీయ, ఉద్యమ, ప్రజాసంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జోగు శాంతన్న, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, వనపర్తి మండల అధ్యక్షులు మాస తిరుపతి, గద్వాల కరుణాకర్, గద్వాల్ రమేష్, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాలువాతో సత్కరించి తునికి సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డ దుబ్బాక మున్సిపాలిటీ 14వ వార్డ్ తునికి సురేష్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు చేగుంట మండలం బోనాల గ్రామం వద్ద కౌన్సిలర్ తునికి సురేష్ నీ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపి కడవెరుగు, చేగుంట మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# కాకి యొక్క ప్రాధాన్యత

మే కార్తీ దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి ఏప్రిల్ 10



"బలగం" సినిమా లో "కాకి" అనే ఒక పక్షిని మన ఆచారంలో భాగంగా చూపించారు... అయితే చాలా పక్షులు ఉన్నప్పటికీ కాకికి మాత్రం ఆ గౌరవం దక్కింది... ఎందుకంటే కాకి - "కాలజ్ఞాని" అంటారు"..! వేకువ జామునే "(బ్రహ్మ ముహూర్తంలో)" మేల్కొని స్నానం ఆచరించే పక్షి కాకి."కావు కావు" అంటూ ఈ బంధాలు, ఈ సిరి సంపదలు... ఏవీ నీవి కావు, ఏవీ శాశ్వతమూ "కావు కావు" అని అందరికీ గుర్తు చేస్తూ బోధిస్తూ అందరినీ తట్టి లేపేది కాకి. ఎక్కడయినా ఆహారం కనిపిస్తే అందుబాటులో ఉన్న "అన్ని కాకులకు" సందేశం పంపి గుమిగూడి అన్ని కాకులు కలసి ఆహారం ఆరగిస్తాయి అంత స్నేహపూర్వకంగా మసిలేది కాకి. శత్రువులను గుర్తించిన వెంటనే అన్ని కాకులకు సందేశం పంపి అన్ని సమీకరణలు చేసి "సంఘటితంగా పోరాటం" చేపట్టేవి కాకులు. ఆడ కాకి - మగ కాకి కలవడం కూడా 'పరుల కంట' పడకుండా ఎంతో గోప్యంగా కలుస్తాయి, అంత గుప్త జ్ఞానం కలిగి ఉండటం చెప్పదగ్గ విషయం. ఒక కాకి మరణిస్తే అన్ని కాకులు గుమిగూడి సంతాపం తెలియజేస్తూ కాసేపు అరుస్తూ రోధనలు చేసి స్నానమాచరించి గూటికి చేరే మంచి ఆచరణ కాకులదే...సూర్యాస్తమయం సమయానికి గూటికి చేరే సలక్షణమైన అలవాటు సమయపాలన కాకులదే...అంతేకాదు సూర్యాస్తమయం తరువాత ఆహారం ముట్టని సద్గుణం కూడా కాకులదే సుమా...కాకులు లేని ప్రదేశం లేదు ఈ భువిపై కాకి పళ్ళు తిని మరో చోట విసర్జన చేస్తే అక్కడ ఆ బీజం పడి మొలకెత్తి మొక్కలు పెరిగి వటవృక్షాలుగా పెరుగుతాయి... అలా పచ్చని ప్రకృతిని విస్తరించి పరిరక్షించుకోవడంలో కాకుల పాత్ర చాలా గణనీయమైనదే అందుకే "కాకులు దూరని కారడవి" అంటారు. కాకులు అరుస్తోంటే ఎవరో కావలసిన బంధువులు వస్తారు కాబోలు అందుకే కాకి అరుస్తోంది అనేవారు పెద్దలు. అంతేకాదు పకృతి వైపరీత్యాలు వచ్చే ముందు (భూమి కంపించే ముందు తుఫానులు వచ్చే ముందు) కాకులు సూచన చేస్తూ అరుస్తూ ఎగురుతూ లోకానికి సూచిస్తాయి. సూర్య గ్రహణం ఏర్పడిన సమయంలో కాకులు గూటికి చేరి గ్రహణం విడిచాక స్నానమాచరించి బయట ఎగురుతాయి. అందుకే కాకిని కాలజ్ఞాని అంటారు. దానధర్మాలు ఆచరించని వారిని ఎంగిలి చేత్తో కాకిని తోలని వారిగా ఉదహరిస్తారు. భోజనం చేసే ముందు మొదటి ముద్ద బయట గోడపై పెట్టి కాకుల్ని పిలిచేవారు పెద్దలు. మానవ జీవన పరిణామంలో కొన్ని తరాలను గుర్తు పెట్టుకునే సాక్షీభూతంగా ఉండే పక్షి కాకి. ఎక్కువ కాలం జీవిస్తుంది కనుక కాకి కలకాలం జీవించడం శాస్త్రంలో కూడా విశదీకరించారు.! కూజాలో రాళ్ళు వేసి అట్టడుగున ఉన్న నీటిని పైకి తెచ్చి తరువాత దాహం తీర్చుకునే సాంకేతిక పరిజ్ఞానం కూడా సంతరించుకుంది కాకి...! భారతీయుల సనాతన ధర్మం - విశిష్టత, ఆవశ్యకత నేటి జనం ఆచరించాల్సినవే. సంఘజీవనం.., సేవాతత్పరత.., మంచి స్నేహభావాలతో., ఈర్ష్యా ద్వేషాలు లేకుండా., కలసి మెలసి అన్యోన్యంగా., అసమానతలకు అతీతమైన ప్రేమానురాగాలతో., నైతిక విలువలు కలిగి కాకిలా కలకాలం జీవిద్దాము. ఇది చదివాక, కాకి జీవనంలో ఇంత తాత్వికత, ఇంత లోతైన అర్థం ఉందా! అనిపించింది. సేకరణ:- ఒక మిత్రుడు ద్వారా వచ్చింది ,నాకు బాగా నచ్చింది, ఇందులో మంచి మేసేజ్ కూడిన నిజాలు ఉన్నాయి కనుక ఈ మెసేజ్ అందరి వద్దకు చేరేలా ప్రయత్నించ సత్యమేవ - జయతే !

# మంచినీటి కోసం ధర్నా రాస్తారోకో

- జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో రాస్తారోకో

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 గంభీరావుపేట మండలం రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై దోసల గూడెం కాలనీలో వారం రోజుల నుండి నీళ్లు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దోసల చంద్రం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేటీఆర్ 10 సంవత్సరాల పాలనలో దోసల గూడెంకు ఒక్క నీటి చుక్క కూడా ఇవ్వలేని అన్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఉన్నటువంటి సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ మాలలను చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. దోసల చంద్రం టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులను చిన్నచూపు చూస్తూ కనీసం మంచినీళ్లకు కూడా నోచుకోలేని పరిస్థితి ఉన్నదంటే కేటీఆర్ నియోజకవర్గంలోని దోసల గూడెం కాలనీలో నీళ్లు రాకపోవడాన్ని జాతీయ మాల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం కేటీఆర్ ను డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్నటువంటి సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్ గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు దోసల గూడెం ఏరియాలో ఒక్కసారి కూడా నీళ్ల సమస్య గురించి పట్టించుకోలేదు. వార్డు మెంబర్లు గెలవకముందు నీళ్ల సమస్య లేదు,గెలిచిన వెంటనే నీళ్ల సమస్య ఎదురు కావడం జరిగింది. నీళ్లు ఉన్న దగ్గర బోర్లు వేయడం జరిగింది, లేని ఏరియాలో బోర్లు ఎందుకు వేయలేరు. వార్డు మెంబర్ల సమస్య ఏమిటంటే కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్నారు అందుకే నీళ్లు వస్తలేవు అని చెప్తున్నారు. తప్ప వార్డ్ మెంబర్లు లేనప్పుడుకూడా ఇందిరమ్మ ఇండ్ల కన్స్ట్రక్షన్ నడిచిన అప్పుడు ఎటువంటి సమస్య లేదు. తుమ్మల రమేష్ అప్పుడు నీళ్లను సక్రమంగా వాటర్ సప్లై చేయడం జరిగింది. ఇప్పుడు మాత్రం వార్డ్ నెంబర్ నీళ్లు ఎవరైతే మంచిగ పనిచేస్తారో వారిని తీసివేసి ఇష్టం వచ్చిన వారిని పెట్టడం జరుగుతుంది. నీళ్లు లేనప్పుడు మొన్న వేసిన బోర్ల నుండి నీళ్లు సరఫరా చేయించాలి ఎస్సీ లోకేషన్ ట్యాంక్ ,మున్నూరు కాపు ఏరియాలో వేయడం జరిగింది. అక్కడ నీళ్లు ఉన్నాయి కానీ వార్డు మెంబరు అక్కడే బోరు వేయడం జరిగింది. నీళ్ల సమస్య ఉన్న దగ్గర బోర్ వేయలేదు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని దోసల గూడెం ను దత్తత తీసుకొని మా యొక్క నీళ్ల దాహార్తి తీర్చాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మద్దెల రాజనర్స్ పిట్ల రఘు కూడేల్లి ప్రవీణ్ కుమార్ నాయకులు టేకుమల చక్రధర్ జీడి వంశీ బంటు కిషన్ జీడి అనంత రాములు శివాజీ మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందుతుడు అరెస్ట్

- 14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడి రిమాండ్
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 10 ముస్తాబాద్





ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు (27), తండ్రి బాల నరసయ్య, 2007 సంవత్సరంలో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5 సంవత్సరాలు), నైపున్య (2 సంవత్సరాలు) ఉన్నారు. 2012 సంవత్సరంలో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భవతిగా ఉన్న సమయంలో,మళ్లీ అమ్మాయి పుడుతుందని అనుమానంతో భర్త ఆంజనేయులు,అలాగే అత్తమామలు ఆమెను మానసికంగా,శారీరకంగా వేధించాగా,అట్టి వేధింపులను భరించలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. ఈఘటనపై 2012లో ఆంజనేయులుపై కేసు నమోదు చేయబడింది. అప్పటి నుండి ఆంజనేయులు పరారీలో ఉండగా దీంతో న్యాయస్థానం అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేయగా జిల్లా టాస్కోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.
పోలీసులకు ఎల్లవ్వ కృతజ్ఞతలు భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తన కూతురు మరియు మనవరాళ్లను హత్య చేసిన అంజనేయులు ను పట్టుకోవడంలో 13 సంవత్సరాల నుండి న్యాయం కోసం తిరుగుతున్నానని జిల్లా ఎస్పీ కి ఈ నెల 6 వతేదీన పిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్పీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడు అంజనేయులను అరెస్ట్ చేయడం పట్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే దిశగా వేగంగా ముందడుగు పడింది. ఈసందర్భంగా ఎల్లవ్వ జిల్లా పోలీసుల తక్షణ స్పందనకు,నిందితుడిని త్వరగా పట్టుకోవడానికి కృషి చేసిన ప్రత్యేక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్, టాస్కోర్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 10 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ముస్తాబాద్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ గోడ పత్రికను (వాల్ పోస్టర్) శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొమ్మాట అశోక్ మాట్లాడుతూ, ఏప్రిల్ 14న కరీంనగర్ కేంద్రంలో జ్యోతిబాపూలే గ్రౌండ్ లో అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. సమానత్వమే లక్ష్యం బాబాసాహెబ్ ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. ఈ సభకు నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బహుజన రాజ్యాధికారం బహుజనుల విద్యా, ఆర్థిక అభివృద్ధి కేవలం అంబేద్కర్ చూపిన బాటలోనే సాధ్యమవుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్లా రవి, కో-కన్వీనర్ రాజేంద్రప్రసాద్, కొల్లూరి సంతోష్,పిట్ల ప్రణయ్, పల్లె వంశీ, పల్లె రాకేష్, శాడిమేలా ప్రభాస్, శాడిమేలా పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.యూ.ఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించిన - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్

**- విద్యార్థి శక్తి దేశ భవిష్యత్తుకు పునాది అజ్మీర సురేష్ నాయక్**




మేకార్తి దినపత్రిక,
దేశంలో విద్యార్థి ఉద్యమాలకు అగ్రగామిగా నిలిచిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అఫ్ ఇండియా (ఎన్.ఎస్.యూ.ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి హక్కుల కోసం పోరాడే శక్తిగా ఎన్.ఎస్.యూ.ఐ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.యూ.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్యార్థుల సమస్యలు దేశ భవిష్యత్తుతో నేరుగా సంబంధం కలిగి ఉంటాయి. ఎన్.ఎస్.యూ.ఐ ఎప్పుడూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులపై పెరుగుతున్న ఫీజులు, నిరుద్యోగం, విద్యా రంగంలో జరుగుతున్న అసమానతలపై పోరాడటంలో ఎన్.ఎస్.యూ.ఐ కీలక పాత్ర పోషిస్తోంది" అని తెలిపారు. అలాగే, ఆయన కేంద్ర ప్రభుత్వం విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తూ "విద్యను వాణిజ్యీకరణ చేయడం, పేద విద్యార్థులకు అవకాశాలు తగ్గించడం వంటి చర్యలు భవిష్యత్తుకు ప్రమాదకరం. ఎన్.ఎస్.యూ.ఐ ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేసి పోరాటం మరింత ఉధృతం చేస్తుంది" అని హెచ్చరించారు. ఎన్.ఎస్.యూ.ఐ ఒక సంస్థ మాత్రమే కాకుండా, అది ఒక ఉద్యమం, ఒక ఆలోచన అని పేర్కొంటూ "విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో, సామాజిక బాధ్యతను పెంచడంలో ఎన్.ఎస్.యూ.ఐ కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో ప్రతి కాలేజీ, ప్రతి యూనివర్సిటీలో ఎన్.ఎస్.యూ.ఐ బలపడేలా కృషి చేస్తాము" అని స్పష్టం చేశారు. విద్యార్థి శక్తి మార్పుకు మూలం...ఎన్.ఎస్.యూ.ఐ ఆ దిశగా ముందుకు సాగుతున్న శక్తి...దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని మరోసారి ఈ వేడుకలు స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు లావుడియా గౌతమ్, శ్రీధర్, సమీర్, షేక్ షాన్వాస్, నిఖిల్, అఫ్రజ్, అశోక్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు....

# నాగపురి ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ వితరణ..

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 10 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మండలంలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం నాడు 1982 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థిని దుంబాల శత్రజ్ఞ రెడ్డి గారి కుమార్తె దుంబాల వీణ డాక్టర్ రవీందర్ రెడ్డి దంపతులు సుమారు 30 వేల రూపాయల విలువగల కంప్యూటర్ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టే ఐలయ్యకు వితరణ రూపంలో అందజేశారు. ప్రస్తుతం ఆ దంపతులు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విధాత మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలకు కొంత సహాయం చేయడంలో సంతృప్తి ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టే ఐలయ్య వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పూర్వ విద్యార్థుల పాఠశాలకు పుత్తడి అని వారి ఎదుగుదలతో దుంకాళి ఆనందపు మత్తడి అన్నారు. తదనంతరము దాత మరియు రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గొట్టం తిరుపతిరెడ్డి లను పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. వితరణకు సహకరించిన జనగామ జిల్లా ఓబుల్ కేశవాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మ రాజీవ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది ఎస్ కృష్ణమూర్తి, టి పద్మ, ఎస్ నిరూపమా, ఏ విజయ్ కుమార్, కే ప్రకాష్ రెడ్డి, మాధవి, కే. స్వర్ణ కుమార్, పి రాజేశ్వరి, ఎస్ కనక లింగం, జి శ్రీధర్, బి ధనలక్ష్మి, ఎండి ఉమర్, ఎస్ స్వామి, బి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో హైటీకోస్ వినూత్న కార్యక్రమం

**- ప్లాస్టిక్‌కు బదులు స్థిరమైన అలవాట్లపై విద్యార్థులలో అవగాహన**

మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో హైటీకోస్ (హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ) ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ సంరక్షణకు దోహదపడే వినూత్న కార్యక్రమం చేపట్టారు. వటవర్లపల్లి, రాయవరం మరియు చెంచుగూడెం గ్రామాల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి, వన్యప్రాణులు, జీవ వైవిధ్యం మరియు టైగర్ రిజర్వ్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా 415 స్టీల్ నీటి బాటిళ్లను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. చిన్నప్పటి నుంచే పర్యావరణహిత అలవాట్లను అలవరచుకోవాలని పిల్లలను ప్రోత్సహించారు. హైటీకోస్ ప్రతినిధులు మాట్లాడుతూ, "పిల్లలే భవిష్యత్తు. చిన్న వయసులోనే వారికి సంరక్షణ భావనను నాటితే, అరణ్యాలు మరియు వన్యప్రాణులను రక్షించే బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు" అని తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు మరియు అంగన్‌వాడీలను లక్ష్యంగా చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి హైటీకోస్ వాలంటీర్ కిరణ్ మరియు నల్లమల ల్యాండ్‌స్కేప్ కోఆర్డినేటర్ బాపురెడ్డి గారు నాయకత్వం వహించారు.



కార్యక్రమ విజయానికి వాలంటీర్ కిరణ్ గారి అంకితభావానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ప్లాస్టిక్‌తో ప్రారంభించండి పిల్లలతో ప్రారంభించండి నల్లమల కోసం సంరక్షణ మనస్తత్వాన్ని నిర్మించండి" అనే సందేశంతో ఈ కార్యక్రమం కొనసాగింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 10 వేములవాడ



వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 54 మంది లబ్ధిదారులకు 17 లక్షల 85 వేల విలువ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు.

# వంతుల వారి గ్రామ సేవకులనందరినీ యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలి..

**- ప్రభుత్వ ఉద్యోగులుగా(జిపిఓలుగా అటెండర్లుగా) వెళ్ళిన వారు వంతుల వారి పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి**
**- సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్**
**- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్కు గ్రామ సేవకుల మెమోరండం**




మేకార్తి దినపత్రిక,
కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాలలో తాత ముత్తాతల నుండి వంశపారపర్యంగా సుంకరీ పని నీరడు పని చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ కార్మికులను యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే గ్రామ సేవకుల నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా జిపివోలుగా అటెండర్లుగా వెళ్లినవారు వంతుల వారి గ్రామ సేవకులకు సంఘంలో గానీ కులంలో గానీ కూర్చుని మాట్లాడుకున్నదాని ప్రకారం పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తరతరాల నుండి తాత ముత్తాతల నుండి వంశ పారంపర్యంగా వస్తున్న వృత్తిని చదువుకున్న వాళ్ళు బతకనీలే అనే పెద్ద మనసుతో పనిని వదులుకొని ఊరికి ఒక్కరిని జిపివోలుగా వీఆర్వోలుగా ఎక్కిస్తే చాలామంది మాట్లాడుకున్న అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా అన్యాయమైన పని కాబట్టి వెంటనే మాట్లాడుకున్న దాని ప్రకారం ఏ గ్రామంలో పెండింగ్ ఉన్నదో వారు కచ్చితంగా తొందర్లోనే క్లియర్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్వీర్, రవి, శేఖర్ సాయిలు, అనిల్, గోపి, సాయిలు పోచయ్య రాజయ్య నర్సింలు గ్రామ సేవకులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌పై హైకోర్టు సీరియస్: జూన్ 10లోపు చెల్లింపులు పూర్తి చేయాలి

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 10 హైదరాబాద్



హైదరాబాద్: రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఆర్థిక శాఖపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "వాళ్ల డబ్బులు వాళ్లకే ఇవ్వడానికి ఎందుకింత ఆలస్యం?" అని కోర్టు ప్రశ్నించింది.
రిటైర్డ్ ఉద్యోగులు తమ బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ దాఖలు చేసిన 754 పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. ఒక్కో పిటిషన్‌లో ఒకటి నుండి పది మంది వరకు పిటిషనర్లు ఉన్నారని కోర్టు గుర్తించింది. ఈ నేపథ్యంలో, ప్రతి పిటిషన్‌లో ఎంత మందికి బెనిఫిట్స్ చెల్లించారో వివరాలతో కూడిన పూర్తి నివేదిక సమర్పించాలని ఆర్థిక శాఖను ఆదేశించింది. రిటైర్డ్ ఉద్యోగులు చాలా సున్నితమైన వర్గమని, వారి జీవితాలతో చెలగాటం ఆడకూడదని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వారికి రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలని హెచ్చరించింది. ఈ కేసును జూన్ 10వ తేదీకి వాయిదా వేస్తూ, ఆలోపు అన్ని బెనిఫిట్స్ చెల్లింపులు పూర్తిచేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు వచ్చే సమయానికి "ఒక్క రిటైర్డ్ ఉద్యోగి కూడా బెనిఫిట్స్ రాలేదని చెప్పకూడదు" అని హైకోర్టు కఠినంగా వ్యాఖ్యానించింది.

# ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

మేకార్తి దినపత్రిక,



కలెక్టరేట్ సమీపం లో గల ఈవీఎం గోదాం ను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. ప్రతీ నెల నిర్వహించే నియమిత తనిఖీలలో భాగంగా ఈవీఎం గోదాంను సందర్శించి పరిశీలించారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, డబుల్ లాక్ సిస్టమ్, ఫైర్ సేఫ్టీ పరికరాలు తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల స్థితి, నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. అనంతరం వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ ఎన్.వి. గిరి, తహసీల్దార్ హిమబిందు, రెవెన్యూ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడవ వార్డులో పందుల వీరవిహారం.... భయాందోళనలో కాలనీవాసులు

**- అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు**

మేకార్తి దినపత్రిక,



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డులో పరిశుభ్రత లోపం ఉందని కాలనీవాసులు చెబుతున్నారు. అచ్చంపేట నుండి చౌటపల్లి వెళ్లే దారిలో చెరువు ఆవరణంలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ ప్రయాణికులను చుట్టుపక్కల కాలనీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పందుల సంచారం వల్ల అపరిశుభ్రత పెరిగి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా చెరువు ఆవరణంలో చనిపోయిన వారి దుస్తులు పరుపులు, చెత్త వేయడంతో డంపింగ్ యార్డ్ లాగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు కౌన్సిలర్ల ద్వారా వినతి పత్రాలు అందించినా కూడా ఎలాంటి ఫలితం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి జనసంచారం ఉన్న ప్రాంతంలో పందులు సంచరించకుండా నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు, కాలనీవాసులు తదితరులు డిమాండ్ చేశారు.

# అప్పుడప్పుడు పెళ్లిళ్లలో చిత్ర విచిత్రాలు జరుగుతుంటాయి



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ ప్రతినిధి
చివరి నిమిషంలో పెళ్లిళ్లు ఆగిపోవడం, కట్నం దగ్గర గొడవలు, భోజనాలు సరిగా లేవంటూ కొట్లాటలు.. ఇలా చెప్పుకుంటూ పోతే వియ్యాలవారి కయ్యాలు చాలానే ఉన్నాయి. అయితే.. కడపలో మాత్రం ఓ వింత కారణంతో వరుడి తరపువాళ్లు పెళ్లి రద్దు చేశారు. కళ్యాణమండపంలో వసతులు సరిగా లేవంటూ వరుడి తరఫువారు గొడవకు దిగారు. మళ్లీ వస్తామని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అలా వెళ్లినవారు ఎంతకీ తిరిగి రాకపోవడంతో పెళ్లి రద్దయ్యింది.

## బాణాల గ్రామంలో ఆర్డిటి వ్యవస్థాపకులు గారి జయంతి వేడుకలు

**– అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు, మహిళలు**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని బాణాల గ్రామం నందు ఆర్డిటి వ్యవస్థాపకులు శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారి 106వ. జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణాల గ్రామం నందు యువతి యువకులు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజినల్ డైరెక్టర్ శ్రీ నాగరాజు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విశాల్, అచ్చంపేట ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాధా, ఏకాలజీ ఎస్టిఎల్ రామకృష్ణ సార్ గారు కమ్యూనిటీ ఆర్గనైజర్ సురేంద్ర పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మహిళలు పురుషులు అందరూ పాల్గొని విన్సెంట్ ఫెర్రర్ గారి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆర్డిటి సంస్థ సహకారంతో గిరిజన జాతికి సంబంధించిన ఎన్నో కుటుంబాలు అభివృద్ధి చెందాయని అదే విధంగా ఆర్డిటి సమస్య ద్వారా గిరిజన కుటుంబాలకు గృహ నిర్మాణం కూడా కల్పించడం, ఆరోగ్య భద్రత మరియు విద్యా అందించడం గొప్ప వరమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కమిషనర్ కు అంబేద్కర్ ఆహ్వాన పత్రిక అందించిన నాయకులు

**– అంబేద్కర్ యువజన సంఘం అచ్చంపేట డివిజన్**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో ఈనెల ఏప్రిల్ 14 తేదీన డాక్టర్ బావా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం అచ్చంపేట డివిజన్ నాయకులు తెలిపారు. ప్రపంచ మేధావి అయినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే తరుణంలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని అచ్చంపేట స్థానిక మున్సిపల్ కమిషనర్ మురళి గారికి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు పాత్కుల శ్రీశైలం, ఆనంద్, అచ్చంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖాదర్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గం మేధావులు, ప్రజాప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలుగు పల్లి కెవిజిబి రవారీ గోడకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే

**– సుమారు 54 లక్షల 50 వేల రూపాయల నిధులతో నిర్మాణం**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం తెలుగు పల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల రక్షణ కూడా నిర్మాణానికి అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గురువారం శంకుస్థాపన చేశారు. కుమారు 54 లక్షల 50వేల రూపాయల నిధులతో నిర్మించనున్న ఈ నూతన ప్రవారీ కూడా పనులను ఆయన పూజా కార్యక్రమాల అనంతరం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు వంటిదని మెరుగైన సమాజానికి అది పునాది అని పేర్కొన్నారు. దేవాలయంలో చదువుకుంటున్న విద్యార్థుల భద్రత దృష్టిలో ఉంచుకొని ఈ ప్రవాహం కూడా నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పేదరికం కారణంగా ఏ ఒక్క ఆడపిల్ల చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం కేవిజిబి లను బలోపేతం చేసిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పైన సమీక్ష



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 10 ప్రతినిధి
కాళేశ్వరం లోని మూడు బ్యారేజీలకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులను పూర్తి చేయాలన్నారు . వీలైనంత త్వరగా ఈ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో గురువారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పైన సమీక్ష నిర్వహించారు. మరమ్మత్తుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించిన ఏజెన్సీలన్నింటిని అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (జబ్పొ=హా) ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణ ను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ , సీడబ్ల్యూపీఆర్ ఎస్ , బ్యారేజీల నిర్మాణ సంస్థలు , డిజైన్ కన్సల్టేషన్స్ తో టీమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ముందడుగు

**– డిసిసి అధ్యక్షులు,వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**
**– అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ**



మేకార్తి దినపత్రిక,
అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ముందడుగు – అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో హనుమకొండ డిసిసి అధ్యక్షులు,వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థను ఆధునీకరించి, బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నేడు హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని 'మా' గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్‌పర్తి, కాజీపేట, ఐనవోలు మండలాలకు చెందిన 146 మంది అంగన్‌వాడీ టీచర్లకు వారు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు సేవలందిస్తున్న అంగన్‌వాడీల పనితీరును మెరుగుపరిచేందుకు సాంకేతికత ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ మొబైల్ ఫోన్ల ద్వారా రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, తద్వారా పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నేతలు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు విజయవంతం చేయాలీ..

మేకార్తి దినపత్రిక,
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తెలిపారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించారు. (1వ రోజు (ఏప్రిల్ 13):రోడ్డు భద్రత గ్రామ సభ గ్రామ స్థాయిలో రోడ్డు భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలి. గ్రామ సర్పంచ్ నేతృత్వంలో 8 నుండి 9 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, వైద్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళలు, యువజన సంఘాలు ఇందులో భాగస్వాములు కావాలి. సభ్యులు రోడ్డు భద్రతపై ప్రమాణం చేయడం, తెరిచి ఉన్న బావులను మూయడం, రోడ్లపై పొదలను తొలగించడం వంటి చర్యలు చేపట్టాలి. వాట్సాప్ గ్రూపుల ద్వారా అవగాహన పెంచాలి. (2వ రోజు (ఏప్రిల్ 14):డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రతిజ్ఞ అంబేద్కర్ జయంతి సందర్భంగా రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేపట్టాలి. ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ల సంఘాలు,



స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలి. ప్రమాదాలకు గురయ్యే కూడళ్లను గుర్తించి, జీబ్రా క్రాసింగ్‌లు, లేన్ మార్కింగ్‌లు పునరుద్ధరించాలి. ట్రాఫిక్ సంకేతాలు, సైన్‌బోర్డుల స్పష్టతను మెరుగుపరచాలి. ప్రమాద ప్రదేశాల్లో రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. (3వ రోజు (ఏప్రిల్ 15):పిల్లల రహదారి భద్రతా దినోత్సవం పిల్లలకు రోడ్డు భద్రతపై ప్రదర్శనలు నిర్వహించాలి. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, పాఠశాల బస్సు భద్రతపై అవగాహన కల్పించాలి. పాఠశాల ప్రాంగణంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రధాన కూడళ్ల వద్ద విద్యార్థులు, పోలీసులు, వాలంటీర్లతో మానవ గొలుసు కార్యక్రమాలు నిర్వహించాలి. కాలనీలలో అవగాహన సమావేశాలు నిర్వహించి, పిల్లల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన లేఖలు రాయించాలి.(4వ రోజు (ఏప్రిల్ 16):సోషల్ మీడియా ఉద్యమం హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలి. డ్రైవర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, లైసెన్సులు, వాహన పత్రాలు, భద్రతా ప్రమాణాలు తనిఖీ చేయాలి. ఆటో, బస్సు, టాక్సీ, పాఠశాల వాహన డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రయాణీకుల భద్రతపై డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలి. (5వ రోజు (ఏప్రిల్ 17):గోల్డెన్ అవర్ ప్రతిస్పందన శిక్షణా కార్యక్రమం రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర సేవలపై శిక్షణ ఇవ్వాలి. పోలీసు సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లు పాల్గొని ప్రథమ చికిత్స, బాధితుల రక్షణపై శిక్షణ పొందాలి. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించాలి.(6వ రోజు (ఏప్రిల్ 18):సున్నా అమలు దినం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా బదులు కౌన్సెలింగ్ ఇవ్వాలి. హెల్మెట్ లేకపోవడం, అతివేగం వంటి ప్రమాదాలపై అవగాహన కల్పించాలి. పాఠశాల బస్సుల భద్రతా తనిఖీలు, డ్రైవర్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి. పాఠశాల ప్రాంతాల్లో తాత్కాలిక భద్రతా సూచికలు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ను అన్ని శాఖల సమన్వయము తో రోజు వారీగా ప్రణాళిక రూపొందించి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు.

# ప్రజా పాలన ప్రగతిలో ఆరోగ్య వారోత్సవాలు..

మేకార్తి దినపత్రిక,
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా గురువారం ప్రభుత్వ ఆసుపత్రి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, ప్రజల్లో ఆరోగ్య సంరక్షణ పట్ల చైతన్యం కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు నిర్వహించిన స్పెషల్ క్యాంప్‌లో భాగంగా సంపూర్ణ సురక్ష కేంద్రం, ట్రాన్స్ జెండర్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రాల ద్వారా ప్రత్యేక వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఆరోగ్య వారోత్సవాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, ప్రత్యేక వర్గాల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని తెలిపారు. పరిశుభ్రత, పోషకాహారం, నివారణాత్మక వైద్యంపై దృష్టి పెట్టడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యశాఖఅధికారి రవీందర్, ఆసువత్రి సూపరేండెంట్ వెంకటేశ్వర్, డి.సి.హెచ్.ఎస్. విజయ భాస్కర్ రెడ్డి, ఆర్డిఓ ఎన్.వి. గిరి తహసీల్దార్ హిమబిందు,



డిపిఆర్ఓ తిరుమల,ఎంపీడీఓ రాణి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, తదితరులు, పాల్గొన్నారు.

## 32 వార్డులో సిసి రోడ్డు పనులు నిర్మాణం

**–32 వార్డ్ కౌన్సిలర్ పాన్ శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక,
ఈరోజు 32 వార్డులు సిసి రోడ్డుపను నిర్వహించడం జరుగుతుంది. ప్రతి వార్డులో సిసి రోడ్లను నిర్మిస్తున్నారు. కాలనీలో ఎక్కడ సిసి రోడ్డు లేకున్నా అక్కడ నిర్మాణం చేస్తున్నారు. సిసి రోడ్లు పాల్గొన్న సుంకరీ రంగన్న, పోహార్ నవీన్, కౌశిక్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com